# ఇన్‌ఫాచ్యుయేషన్

అడల్ట్స్ ఓన్లీ కథ!

A

షేక్ రఫి

''ఏవండీ..'' తన వేలి కొసలతో భర్త శ్రీచంద్ర ఛాతీని నిము రుతూ చెప్పిన శాంతి గొంతు నుండి ఆప్యాయత ధ్వనించింది.

గది నిండా ఆకుపచ్చని కాంతిని ప్రసరింపజేస్తున్న జీరోబల్బు వైపు చూస్తున్న శ్రీచంద్ర ఏదో ఆలోచనలో ఉండిపోయి శాంతి పిలుపుని ఆల కించలేదు.

''మిమ్మల్నే..'' ప్రేమ మిళితమైన అసహనమది.

''ఊ..'' మెల్లగా తలని శాంతి వైపు తిప్పి ఏమి టన్నట్టు చూసాడు.

''ఏదైనా మాట్లాడండి'' భర్తవైపు ఆరాధనా పూర్వకంగా చూస్తూ అంది.

''ఏం మాట్లాడాలి?'' శ్రీచంద్ర అడిగాడు భావరహితంగా.

''అది కూడా నేనే చెప్పాలా?'' చిరుకోపంతో అంది శాంతి.

''సరే అయితే... నువ్వు భోంచేసావా?'' అడిగాడు.

''చేసాను'' చెప్పింది.

''పిల్లలిద్దరూ తిన్నారా?'' నవీన్, శ్వేతల గురించి అడిగాడు.

''తిన్నారు'' చెప్పింది.

''ట్యూషన్‌కెళ్లారా?''

''అవును''

''పోస్ట్ ఏదైనా వచ్చిందా?''

''లేదు''

''ఫోన్ కాల్స్''

''లేవు''

''ఈ సాయంత్రం టీవీలో ఏ ప్రోగ్రాం చూసావ్?''

''అంత టైమెక్కడిది? ఎప్పుడో తప్పించి, నేను టీవీ అంత ఎక్కువగా చూడనని మీకు తెలుసుకదా!''

''అవునవును... ఇప్పుడేం మాట్లాడాలి? ఆ... గుర్తొచ్చింది..శ్వేత బర్త్‌డేకి ఏ కలర్ ఫ్రాక్ కొంటే బావుంటుంది?'' శ్రీచంద్ర అడిగాడు.


''శ్వేత బర్త్‌డేకి ఇంకో నాలుగు నెలల టైముంది. మాట్లాడమని నేనడిగానని ఇలాగేనా మాట్లాడ్డం? టైమ్ పదకొండు దాటుతోందిప్పుడు. పగలంతా మీరు ఆఫీసులో, నేనింటి పనుల్తో బిజీగా ఉంటాం. మనకు ఏకాంతాన్ని ప్రసాదించేది ఈ టైమే కదా! మనసు నిండా అనురాగాన్ని నింపుకుని మీ పక్కకు చేరితే ఇడ్లీ రవ్వ గురించో మైదాపిండి గురించో మాట్లాడతారేం?'' ప్రేమగా విసుక్కుంటూ అంది శాంతి.

''నేనెప్పుడు అడిగానలా?'' ప్రశ్నించాడు.

''లేకపోతే ఏవిటండి? తొమ్మిదింటికి ఇంటికొచ్చి, స్నానం చేసాక టీవీ ముందు కూర్చుని ఛానెళ్లు మారుస్తూ పది వరకు గడిపారు. ఉదయం తొమ్మిదింటికి బయలుదేరితే మళ్లీ మీ దర్శనం లభించేది రాత్రి తొమ్మిది తర్వాతే. అయినా ఆఫీసు వర్కింగ్ అవర్స్ టెన్ టు ఫైవ్ కదా! తొమ్మిదింటి వరకు బయటేం చేస్తుంటారు? మీ కోసం మూడు ప్రాణాలు ఎదురు చూస్తుంటాయని మీకు తెలుసా?'' అడిగింది శాంతి.

''ఆఫీసులో ఒక్కోసారి లేటవుతుంది శాంతీ. ఒకవేళ ఆఫీసునుంచి నేరుగా ఇంటికొద్దామని బయలుదేరినా దార్లో ఎవరైనా ఫ్రెండ్స్ ఎదురవుతారు. అయాం సారీ.'' నొచ్చుకుంటూ అన్నాడు శ్రీచంద్ర.

''పెళ్లయిన పదేళ్ల వరకూ బాగానే ఉన్నారు. పదేళ్లు దాటింతర్వాతే ఈ 'సారీ'లు మొదలయ్యాయి కొత్తగా'' మూతి



విరుస్తూ చెప్పింది శాంతి.

''నన్ను అనుమానిస్తున్నావా?'' శాంతిని దగ్గరకు లాక్కుని బుగ్గపై ముద్దు పెట్టుకుంటూ అన్నాడు శ్రీచంద్ర.

''లేకపోతే ఏమిటండి? పెళ్లయి ఇన్నేళ్లయినా భార్య మనసుని అర్థం చేసుకోరేం?'' శ్రీచంద్ర ఛాతీపై వెంట్రుకల్ని సున్నితంగా లాగుతూ గోముగా అడిగింది శాంతి. సరస సంభాషణ నేపథ్యంలో నుండి వచ్చే ఓ రకమైన హస్కీ వాయిస్ లాంటిదది.

''పిల్లలు నిద్రపోయారా?'' అడిగాడు శ్రీచంద్ర.

''ఎప్పుడో'' చెప్పింది.

''అవునూ... నాకో అనుమానం. పగలంతా ఇంటి పనితో అలసిపోతావు కదా! నిద్ర రాదా నీకు?'' అడిగాడు.

''మీరు ప్రేమగా నన్ను దగ్గరకు తీసుకుని నాతో వాత్సల్యపూర్వకంగా మాట్లాడే నాలుగు మాటల్తో నా శ్రమంతా హుష్ కాకి అయిపోతుంది. మీ సమక్షంలో సెలయేరు లభించిన బాటసారిలా ఫీలవుతాను నేను'' భర్త కళ్లలోకి తన్మయత్వంగా చూస్తూ అంది శాంతి.

''నిజంగానా?'' అడిగాడు శ్రీచంద్ర. అవునంటూ కళ్లతోనే చెప్పిందామె.

''అయితే టాల్‌స్టాయ్ చెప్పింది నిజమే!'' అన్నాడు.

''ఏమని?''

''మంచి భార్య లభించడానికి మించిన అదృష్టం..మగవాడికి ఈ ప్రపంచంలో వేరే ఏదీ ఉండదని'' చెప్పాడు.

''మంచి భార్యంటే?'' అడిగింది శాంతి.

''నీలాగన్నమాట'' శాంతి చెవిని సున్నితంగా కొరుకుతూ అన్నాడు శ్రీచంద్ర.

''ఏవండీ..నేనో విషయమడుగుతాను. నిజం చెబుతారా?'' అడిగింది.

''అంటే నేనిప్పటివరకూ చెబుతూ వస్తున్న విషయాలన్నీ అబద్ధాలనా?'' అడిగాడు.

''అలాక్కాదు''.

''మరి..!?''

''రాత్రి తొమ్మిదయ్యేవరకూ బయటెందుకు తిరుగుతుంటారు? ఇంటికి రావొచ్చుగా... డాడీ ఎప్పుడొస్తారు మమ్మీ? డాడీ ఎన్ని గంటల కొస్తారు? అంటూ పదే పదే అడుగుతున్న పిల్లలకు సమాధానం చెప్పలేకపోతున్నాను. ఒక్కరోజు, రెండ్రోజులైతే ఏదో సర్దిచెప్పొచ్చు. గత ఆరు నెలల నుండి ఇదే వరస మీది. ఏమైంది మీకు? చేస్తుంది అదే ఉద్యోగమే కదా!'' అడిగింది శాంతి.

''చెప్పాను కదా శాంతీ!'' విసుక్కుంటూ అన్నాడు శ్రీచంద్ర.

''ఏం చెప్పారు? ఫ్రెండ్స్ కలుస్తారని చెప్పారు. మన పిల్లలకంటే ఆ ఫ్రెండ్సే ఎక్కువా మీకు?'' అడిగింది.

''ఒక్కోసారి పనిభారం వల్ల ఆఫీసులోనే ఉండిపోవాల్సి ఉంటుంది'' సంజాయిషీగా అన్నాడు.

''అబద్ధాలాడకండి... రెండు, మూడు సార్లు నేను ఆఫీసుకి ఫోన్ చేస్తే కరెక్టుగా అయిదింటికే వెళ్లిపోయారని చెప్పారు. అప్పట్లో నేను మిమ్మల్ని అడిగితే, వర్క్‌లోడ్ వల్ల ఆఫీసులో ఉండిపోయానని అబద్ధం చెప్పారు'' అంటించింది శాంతి. ఖంగుతిన్నాడు శ్రీచంద్ర.




''అప్పుడేదో మరచిపోయి అలా చెప్పి ఉంటాను. అయామ్ సారీ! ఫ్రెండ్స్‌తో కబుర్లు తప్ప పెద్ద పనులేవీ ఉండవు నాకు'' చెప్పాడు శ్రీచంద్ర.

''పెద్దపనులంటే..?'' అడిగింది శాంతి.

''శాంతీ... నీ ఉద్దేశమేంటో నాకర్థమైంది.. చూడు..నీవేం చెప్పాలనుకుంటున్నావో అర్థం చేసుకోలేనంత వెర్రితనం నాలో లేదు. 'ఆడ' స్నేహితుల గురించే కదా నీ అనుమానం?'' అడిగాడు.

''అలాగన్నానా? గుమ్మడి కాయల దొంగెవరంటే భుజాలు తడుముకుంటారేం? నా సంగతి పక్కనుంచండి. పిల్లల మంచి చెడ్డలు పట్టించుకునే బాధ్యత మీకు లేదా?'' అడిగింది.

''ప్లీజ్ స్టాపిట్ శాంతీ... ప్లీజ్ స్టాప్ ది నాన్సెన్స్. నా బాధ్యతల గురించి వేరొకర్తో చెప్పించుకునే అవసరం నాకింకా రాలేదనుకుంటున్నాను. ఆ అవసరం రాదు కూడా'' చెప్పాడు.

''కీపిటప్..మీ బాధ్యత మీకు గుర్తున్నందుకు సంతోషంగా ఉంది'' అంది శాంతి.

''ఎందుకుండదు సంతోషంగా? నా మూడ్ పాడు చేసావు..ఛీ..'' అంటూ పక్కకు తిరిగి పడుకున్నాడు శ్రీచంద్ర.

''మంచి భార్య దొరికిందని మీరు చెప్పి అయిదు నిముషాలు కూడా కాలేదు'' అంది శాంతి శ్రీచంద్రని ఉడికిస్తూ..భర్త వీపుని కాంక్షతో కొరకసాగిందామె.

''నేన్నీతో మాట్లాడను పో..'' కోపంతో అన్నాడు శ్రీచంద్ర.

''మాట్లాడమని ఎవరన్నారు? మాటలు

## హృషితా అదృష్టం

**మనం మారదామన్నా కొన్నిసార్లు మారలేం. పరిస్థితులే మనల్ని మార్చేస్తాయి. 'సినిమా ఇండస్ట్రీకొచ్చి రెండేళ్లు అవుతోంది కదా మీ స్పందన ఏమిటి?' అని అడిగితే 'ఇక్కడ కష్టపడి పనిచేస్తేనే అనుకున్నది సాధించగలం. అయితే కొన్ని పరిస్థితులు మన విజయావకాశాల్ని ప్రభావితం చేస్తాయి' అంటోంది హృషితాభట్. 'అయితే అదృష్టవశాత్తూ నేను బాధపడే సంఘటన లేవీ నాకు ఎదురుకాలేదు' అంటోంది.**

చాలు...ఇప్పుడు చేతలు కావాలి'' శ్రీచంద్రని కవ్విస్తూ అంది శాంతి.

''నాకు మూడ్ లేదు'' చెప్పాడు.

''పర్లేదు..మూడ్ నేను తెప్పిస్తాను'' శ్రీచంద్ర జుట్టులోకి వేళ్లు పోనిస్తూ అంది.

''జుట్టు వదులు. నొప్పెడుతోంది'' బాధగా అన్నాడు.

''ముందు నావేపు తిరగండి మీరు'' చెప్పింది.

''తిరక్కపోతే..''

''జుట్టు పీకేస్తాను''

''వద్దు..'' అంటూ శాంతివైపు తిరిగి ''జుట్టు అలాగా లాగడం? సరసం తెలీదు, ఇడియట్'' అన్నాడు.

''అవును తెలీదు, మీరు నేర్పించండి. నేర్చుకుంటాను'' శ్రీచంద్ర ముక్కుతో తన ముక్కుని రాస్తూ అంది శాంతి.

''యూ..!'' అంటూ శాంతి నడుం చుట్టూ చెయ్యి వేసి దగ్గరకు లాక్కున్నాడు శ్రీచంద్ర. ఆమె పెదవుల్ని ముద్దాడి, ఆమె ఎదలో తల దాచుకున్నాడు. శ్రీచంద్ర సరసానికి శాంతి శరీరంలో గిలిగింతలు మొదలయ్యాయి. మెల్లగా తన ముఖాన్ని కిందికి తెస్తూ శాంతి నాభిపై ముద్దులు కురిపించసాగాడు. శాంతి..కితకితలు పెట్టినట్టు ఫీలైంది.

''అబ్బ ఊర్కోండి..అయ్యో..వద్దు..అహ'' శ్రీచంద్ర చర్యలకు పలవరించసాగింది. ఇద్దరి శరీరాలు మ్యాగ్జిమమ్ వేడెక్కాయి. అలారంలోని ముల్లు రెండూ ఐక్యమయ్యాయనడానికి నిదర్శంగా పన్నెండు గంటలు మోగాయి.

★ ★ ★

బ్రిటీష్ లైబ్రరీ మెట్లు దిగుతూ ప్రియంవదని చూసాడు శ్రీచంద్ర. తనొస్తుందని ఎక్స్‌పెక్ట్ చేసాడతను. ప్రియంవద నవ్వుతోంది. తనూ నవ్వుతూ విష్ చేసాడు.

''ఆఫీసు నుండి ఇదేనా రావడం?'' అడిగాడు.

''ఈరోజు కొంచెం లేటయింది..మీ బైక్ చూసి..'' చెప్పింది.

''ఐసీ..'' అన్నాడు ప్రియంవదని చూస్తూ..ప్రియంవదతో శ్రీచంద్రకు పరిచయమై ఆరు నెల్లయింది.

ప్రియంవద అందంగా ఉంటుంది. ముప్పయ్యేళ్ల ప్రియంవద వయసులో శ్రీచంద్రకన్నా అయిదేళ్లు తక్కువుంటుంది. ప్రియంవదకు పెళ్లయి నాలుగేళ్లయింది. ఇద్దరూ పన్జేసే ఆఫీసులు పక్క పక్కనే ఉన్నాయి.

''ఆ నావెల్ పేరేంటి?'' శ్రీచంద్ర చేతిలోని పుస్తకాన్ని ఉద్దేశించి అడిగిందామె.

''ఇది 'ఓల్డ్‌మాన్ అండ్ ద సీ' అవి హెమింగ్వే రాసిన పుస్తకం..'' చెప్పాడు శ్రీచంద్ర. అప్పుడు సమయం సాయంత్రం ఆరవుతోంది.

అది డిసెంబర్ నెల కావడంతో వాతావరణం చలిగా ఉంది. బైక్‌మీద చేతులుంచి మాట్లాడుకోసాగారిద్దరూ.

''మిల్స్ అండ్ బూన్ తాలూకు సాహిత్యమనుకున్నారా?'' నవ్వుతూ అడిగాడు శ్రీచంద్ర ప్రియంవద కళ్లలోకి చూస్తూ. శ్రీచంద్ర అలా అడిగేసరికి ప్రియంవదకు సిగ్గుముంచుకొచ్చి చెక్కిళ్లు ఎర్రబడ్డాయి.

''మీరు తెలుగు లిటరేచర్ చదవరా?'' అడిగింది.

''ఎప్పుడో ఒకసారి! ఇంగ్లీష్ లిటరేచరన్నా, ఇంగ్లీష్ సినిమాలన్నా నాకు చాలా ఇష్టం. వారి ప్రొఫెషనలిజమంటే నాకు మక్కువ'' చెప్పాడు శ్రీచంద్ర.

''అలవాట్లు కూడా అవేగా..'' కళ్లతో కవ్విస్తూ చెప్పింది ప్రియంవద.



''అఫ్‌కోర్స్..తెలుగులో కృష్ణశాస్త్రి కవిత్వమంటే చాలా ఇంటరెస్ట్ నాకు'' చెప్పాడు.

''ఒక కవిత చెప్పండి'' అడిగింది.

''కవితంటే..'' అంటూ గుర్తు చేసుకుని, ''ఆ... ఆకులో ఆకునై పువ్వులో పువ్వునై, కొమ్మలో కొమ్మనై, నునులేత రెమ్మనై ఈ అడవి దాగిపోనా..ఎటులైనా ఇచటనే ఆగిపోనా..'' చెప్పాడు శ్రీచంద్ర.

''ఏదో సినిమా పాటలా అనిపిస్తోందే..'' అడిగింది.

''అవును. మేఘసందేశం..'' చెప్పాడు శ్రీచంద్ర.

''ఎస్..కరెక్ట్..చాలా బాగా రాసాడు.'' చెప్పింది.

''కృష్ణశాస్త్రి భావుకత అద్భుతంగా ఉంటుంది. ఇండియన్ వర్డ్స్‌వర్త్... అతను'' మెచ్చుకుంటూ అన్నాడు.

''అందమైన కవిత వినిపించి నన్ను ఆహ్లాదపరిచారు. మరి అలాగే ఈ చలి వాతావరణంలో తినడానికేదైనా వేడివేడిగా...'' రెండు అరిచేతుల్నీ రాస్తూ అడిగింది ప్రియంవద.

## అదేం లేదు

**సినిమా తారల జీవితాలపై మీడియా ఎప్పుడూ కన్నేసి ఉంచుతుంది. పాఠకులు కూడా వారి గురించి రాసే వార్తల్ని ఎంతో ఆసక్తిగా చదువుతారు. అమీషాపటేల్ ఈమధ్య విక్రంభట్‌తో చెట్టాపట్టాలేసుకు తిరుగుతోంది. ఆమె విక్రంతో కలిసి రెస్టారెంట్‌ల చుట్టూ తిరుగుతూ గంటల కొద్దీ కబుర్లు చెప్పుకుంటున్నారట. ఈ విషయం గురించే అడిగితే "మా ఇద్దరి మధ్య ఉన్నది స్నేహబంధం మాత్రమే' అంటోంది అమీషా. అయితే వీరిద్దరూ ప్రేమలో తలమునకలైవున్నారని అంతా అనుకుంటున్నారు.**

''వైనాట్... ష్యూర్... ఏం కావాలో అడగండి. కట్‌లెట్ కావాలా? పానీ పూరీయా, వేడి వేడి మిరపకాయ బజ్జీలా..లేక కామత్‌లో దోశ తింటారా?'' అడిగాడు.

''మీ లిస్టు వింటుంటే నోట్లో నీళ్లూరుతున్నాయి. కామత్‌కు వెళదాం పదండి. బజ్జీలు అవీ రేపుతినొచ్చు'' చెప్పింది.

''పదండి.. '' చేతిలోని హెమింగ్వే రచనని స్ప్లెండర్ డిక్కీలో పెడ్తూ చెప్పాడు శ్రీచంద్ర.

''కానీ ఒక షరతు!'' బైక్‌పై కూర్చుంటూ

చెప్పింది ప్రియంవద.

''ఏంటది?'' అడిగాడు.

''బిల్ మాత్రం నే పేచేస్తా..'' చెప్పింది.

''ఓ అదా! ఇంకేదో అనుకున్నాను..'' నవ్వుతూ బైక్ స్టార్ట్ చేసాడు శ్రీచంద్ర. ''బిల్ నే పే చెయ్యలేనా?'' దార్లో అడిగాడు.

''వద్దు శ్రీ..మీ ఒక్కరి జాబ్‌పై టోటల్‌గా మీ ఫ్యామిలీ అంతా డిపెండ్ అయి ఉంది. అసలు మీరు ఖర్చు చెయ్యడం నాకిష్టముండదు. నా విషయమంటారా? దివాకర్‌కూ నాకూ ఇద్దరికీ ఉద్యోగాలున్నాయి. ఇద్దరం సెటిల్డ్'' చెప్పింది ప్రియంవద.

''ప్రియా..చాలా రోజుల్నుంచీ నిన్నో విషయం అడగాలనుకుంటున్నాను. నువ్వు దివాకర్‌ను మోసం చేస్తున్నావేమో ఎప్పుడైనా ఆలోచించావా?'' అడిగాడు శ్రీచంద్ర.

''ఏం? నువ్వు మాత్రం శాంతికి అన్యాయం చెయ్యడం లేదా? అసలు నన్నడిగితే ఇది అన్యాయమని, అక్రమమని మధన పడాల్సిన అవసరం లేదు. నన్నో అసమర్థుడికిచ్చి కట్టబెట్టారు మావాళ్లు. కేవలం నాకు తాళికట్టి, దివాకర్ సమాజం నుండి మగతనపు లైసెన్స్ తీసుకున్నాడు. కానీ నాకు కన్నెరికం చేసి, నా జీవితాన్ని సంతోషమయం చేసిన నువ్వే నా దృష్టిలో నిజమైన భర్తవి..'' చెప్పిందామె.

''మీ ఇద్దరి మధ్య రాత్రి ఏదైనా గొడవ జరిగిందా?'' మళ్లీ తనే అడిగింది ప్రియంవద.

''లేటెందుకవుతుందంటూ గొడవ చేస్తోంది..'' శ్రీచంద్ర చెప్పాడు.

''ఆఫీసులో పనుందనో లేక ఫ్రెండ్ కలిసాడనో చెప్పకపోయారా?'' సలహా ఇచ్చింది.

''ప్చ్... అవన్నీ చెప్పినా వేస్ట్. ఆఫీసుకు ఫోన్ చేస్తోంది'' అన్నాడు. వారి మాటల్లో కామత్ వచ్చేసింది. హోటల్ బైట బైక్ పార్క్ చేసి లోపలికెళ్లారిద్దరూ. ఓ కార్నర్ సీటు సెలక్టు చేసుకుని ఫ్రెషప్ అయి కూర్చున్నాక సర్వర్‌తో ఆర్డర్ చేసాడు శ్రీచంద్ర.

''శాంతి మన గురించి ఏదైనా ఎక్స్‌పెక్ట్ చేసిందా?'' మెల్లగా శ్రీచంద్రని అడిగింది ప్రియంవద.

''లేదు, కానీ శాంతి చాలా తెలివైంది. అయినా మా ఇద్దరి నడుమా ఏ విధమైన గొడవలు లేవు. ఒక్కోసారి నా భార్యకు అన్యాయం చేస్తున్నానేమో అని గిల్టీ ఫీలవుతుంటాను. శాంతి నన్నెంతగానో ప్రేమిస్తుంది. నా అవసరాలను నిత్యం కనిపెడుతూ, నేను అడక్కముందే అన్నీ సవ్యంగా సమకూర్చుతూ ఉంటుంది. అలాగని చెప్పి నీ ఆకర్షణ నుండి దూరం కాలేకపోతున్నాను. ఇటు నా భార్యతో మనస్ఫూర్తిగా దగ్గరవలేకపోతున్నాను. అటు ప్రేయసితో సంపూర్ణంగా గడపలేకపోతున్నాను. ఏమిటీ ద్వైదీభావన?'' శ్రీచంద్ర అన్నాడు.

''మీ మాటల్ని బట్టి చూస్తుంటే మీరు టెన్షన్‌కు లోనవుతున్నట్టు అనిపిస్తుంది. ముందు మీరు రిలాక్స్ కండి. ఒక్క రెండు నిముషాలు కళ్లు మూసుకుని మెడిటేషన్ ఏకాగ్రతగా చెయ్యండి. ఈ ప్రపంచంతో మీకు ఏ విధంగానూ సంబంధం లేదని ఓసారి మనసులో అనుకోండి.'' చెప్పింది ప్రియంవద.

''హిప్నటైజ్ చేస్తున్నావా?'' నవ్వుతూ అంటూ కళ్లు కాసేపు మూసాడు.

''ఇప్పుడు... తెరవండి'' చెప్పింది. కళ్లు తెరిచాడు శ్రీచంద్ర.

''ఇప్పుడు మీకేం కనిపించింది?'' అడిగింది ప్రియంవద.

''దోశ కనిపించింది'' చెప్పాడు శ్రీచంద్ర తన ముందున్న దోశని చూస్తూ. దాంతో నవ్వాగలేదు ప్రియంవదకు.

ప్రియంవద నవ్వుతో శ్రుతి కలిపాడు శ్రీచంద్ర.

## రవీనా ధైర్యం

**సినిమా ఇండస్ట్రీలో రూమర్లు గాలి కన్నా వేగంగా ప్రయాణిస్తాయి. ఆ రూమర్లలో కొన్ని నిజాలున్నా వాటి ప్రభావం కొంత మందిపైనే పడుతుంది. అక్షయ్‌కుమార్‌తో ప్రేమాయణం ఎంతవరకూ వచ్చిందని అడిగితే రవీనా ఇలాంటి ఉపోద్ఘాతాలిస్తోంది. 'అక్షయ్‌కి నాకు మధ్య ఏదో ఉందని పత్రికలు రాస్తున్నాయి. ఆయన నాకు ఫ్రెండ్ మాత్రమే' అంటోంది రవీనా. 'కరీనాకపూర్, ఈషా డియోల్ గురించి కూడా ఇంతకుముందు ఇలాంటి రూమర్లే వచ్చాయి. ఇప్పుడు నా వంతు వచ్చినట్టుంది. అంత మాత్రాన నేనేమీ ఇబ్బందిగా ఫీలవ్వడం లేదు' అంటూ లెక్చరిస్తోంది రవీనా.**



''సారీ... ఏమనిపించింది అనబోయి ఏం కనిపించిందని అన్నాను'' చెప్పింది ప్రియంవద.

''ఏదో ఒకటి. కానీ కళ్లు మూసుకున్నా నాకేమీ అనిపించలేదు..'' శ్రీచంద్ర అన్నాడు.

''పొద్దున్నే యోగా చెయ్యండి. మనసుకి ప్రశాంతత లభిస్తుంది'' చెప్పింది.

''ఉదయం ఎనిమిదిగ్గాని నిద్ర మెలకువ రాదు నాకు. ఆ యోగాలేవో మీ ఆయనతో చేయించు. పొటెన్సీ అయినా వస్తుందేమో!'' అన్నాడు.

''అది ఈ జన్మలో జరగని పని. ఆ విషయం ఎప్పుడో కన్‌ఫర్మయింది'' చెప్పింది. తన క్రింది పెదవిని పంటితో నొక్కి టేబిల్ కింద తన కాలి బొటనవేలితో శ్రీచంద్ర కాలిని రాసిందామె.

''ఉహూ... వీల్లేదు. ఈరోజు లేటయితే శాంతి ఒప్పుకోదు'' తన నిర్ణయం

చెప్పాడు శ్రీచంద్ర.

''శ్రీ ప్లీజ్..ఈరోజు నీ లాలన కావాలి నాకు. కావాలంటే మన పునః సమాగమాన్ని మరో వారానికి వాయిదా వేద్దాం... ప్లీజ్ కాదనకు'' అభ్యర్థనగా అంది ప్రియంవద.

''లేటవుతుందేమో! ఈ ప్రపోజల్ రాత్రే విని పించి ఉంటే, ఇంటి దగ్గర శాంతికి చెప్పి ఉండే వాణ్ణి'' సాలోచనగా అన్నాడు శ్రీచంద్ర.

''ఇండీసెంట్ ప్రపోజల్ గురించా?'' నవ్వింది ప్రియంవద.

''నీకేంటి? తెగించావు..కానీ నాకు కొన్ని కమిట్‌మెంట్స్ ఉన్నాయి కదా!'' చెప్పాడు శ్రీచంద్ర.

ప్రియంవద పైట జారి, ఆమె బరువైన పచ్చని ఎదసంపద చీలికపై శ్రీచంద్ర దృష్టిపడింది. కొన్ని సెకన్లు ప్రియంవద తన పైటని సర్దుకోలేదు.

''వెళ్దామా?'' హృదయస్పందన పెరిగాక అన్నాడు శ్రీచంద్ర.

ప్రియంవదకు కావాల్సింది కూడా అదే! బైక్ తీసాక, దారిపొడవునా తన ఎదను శ్రీచంద్ర వీపునకు రుద్దుతూ అతన్లో మరింత వేడిని రాజేసింది ఆమె.

★ ★ ★

చెమటతో తడిసిపోయారిద్దరూ. రాత్రి పదకొండుంపావు అవుతోంది.

''ఎప్పుడూ ఈ చిలిపి పనులే మీకు'' శ్రీచంద్ర ముక్కు పట్టుకుని లాగుతూ అంది శాంతి. శాంతి కళ్లలోకి ప్రేమగా చూసాడు శ్రీచంద్ర.

''సిగ్గులేదు..'' చిన్నగా అంది శాంతి. శ్రీచంద్ర మందహాసం చేసాడు.

''సిగ్గుదేనికి?'' అడిగాడు.

''ఇటువంటి పనులు చెయ్యడానికి!'' చెప్పింది.

''ఇందులో సిగ్గుపడే విషయమేముంది? వివాహమనే పవిత్ర బంధంలో మనిద్దరం బంధింపబడ్డాం. కష్టసుఖాల్ని సమానంగా అనుభవించాలి మనం. కాబట్టి పెళ్లయ్యాక ఇదంతా కామనే!'' అన్నాడు శ్రీచంద్ర.

''మీకన్నీ కామన్‌గానే ఉంటాయి. జీవితాన్ని ఇంత తేలిగ్గా తీసుకున్న వ్యక్తిని మిమ్మల్నే చూస్తున్నాను'' చెప్పింది శాంతి.

''సర్లే..నీ ఇష్టప్రకారమే జీవితాన్ని ఇక మీదట సీరియస్‌గా తీసుకుంటాను.'' నవ్వు దాచిపెడుతూ అన్నాడు శ్రీచంద్ర.

''ఏవండీ..''

''ఊ..''

''మీరెప్పటికీ నన్నిలాగే ప్రేమిస్తారా?'' శాంతి హఠాత్తుగా అలా అనడంతో ఆశ్చర్యపోయిన శ్రీచంద్ర సమాధానం కోసం తడుముకున్నాడు.

''నీ మాటలు నాకర్థం కావడం లేదు శాంతీ!'' చెప్పాడు.

భర్త హృదయంలో తలదాచుకుంది శాంతి. శాంతి శిరస్సు నిమరసాగాడు శ్రీచంద్ర ఆప్యాయంగా.

''ఎందుకో తెలీదుగానీ, ఒక్కోసారి నాకు భయమేస్తుందండి..'' అంది శాంతి.

''భయమా... భయమెందుకు?'' అడిగాడు.

''మనం విడిపోతామేమో అని అప్పుడప్పుడూ నాకనిపించి భయంతో చెమటలు పడతాయి నాకు'' చెప్పింది.

''ఏయ్ పిచ్చిపిల్ల..ఏమిటా పిచ్చి పిచ్చి మాటలు..'' కసిరాడు.

''ఎందుకో ఒక్కోసారి కలలు కూడా వస్తుంటాయి'' అంది శాంతి.


''ఊర్కో... అలా నెగటివ్‌గా ఎందుకాలోచిస్తావు?'' అని

''మనమిలా నెగటివ్‌గా ఆలోచిస్తూ పోతే అంతే సంగతులు. ఈ నెగటివ్ థింకింగ్ అనేది ఒక అడిక్షన్ లాంటిది. అది క్రమంగా డిప్రెషన్‌కి దారి తీస్తుంది'' చెప్పాడు శ్రీచంద్ర.

''నవీన్ శ్వేతలు మన అనురాగపూరిత దాంపత్యానికి చిహ్నాలు. పెళ్లయి ఇన్నేళ్లయినా మనిద్దరి నడుమా ఎలాంటి గొడవలు జరగలేదు.

అభిప్రాయాల్ని మన్నించుకుంటూ, సలహాల్ని గౌరవిస్తూ వస్తున్నాం కదా! అటువంటిది ఇన్నేళ్ల తర్వాత సడెన్‌గా నీకేమైంది?'' అంటూ భార్య వైపు చూసిన శ్రీచంద్ర సైలెంటయిపోయాడు. శాంతి నిద్రలోకి జారుకుంది. కొన్ని నిముషాల పాటు అలాగే శాంతి ముఖాన్ని చూస్తూ ఉండిపోయాడు శ్రీచంద్ర. తన ఛాతీపై చేతులు వేసి ప్రశాంతంగా నిద్రపోతోందామె!

శాంతి ముఖంలో ఎంత ప్రశాంతత ఉంది! మనసులో అనుకున్నాడు శ్రీచంద్ర.




ఫ్యానుగాలికి ఆమె కురులు నుదుటిపై కదలసాగాయి. శాంతి చేతుల్ని మెల్లిగా తప్పిస్తూ లేచి కూర్చున్నాడు శ్రీచంద్ర.

శాంతి చెప్పిన మాటలు గుర్తుకు రాసాగాయి. శ్రీచంద్రలో ఒక విధమైన అపరాధ భావన తొంగి చూసింది.

అసహనానికి లోనయ్యాడతను. దేవతలాంటి శాంతిని, తన మీద ఎన్నో ఆశల్ని, ప్రేమని, నమ్మకాన్ని పెంచుకున్న శాంతినా తను మోసం చేస్తున్నది? శాంతి తనకేం తక్కువ చేసింది? అన్ని విధాలా అనుకూలవతి అయిన భార్యతో ఒక భర్త ప్రవర్తించవలసిన పద్ధతేనా ఇది? తనెంత మోసగాడు?

తన భార్యకేమాత్రం అనుమానం కలుగకుండా ప్రియంవదతో రాసలీలలు సాగిస్తున్నాడు. ఛీ..ఛీ..ఆ విషయం తలుచుకుంటే తన మీద తనకే రోత కలిగింది శ్రీచంద్రకు.

ప్రియంవదలో ఉన్నదేమిటి? శాంతిలో లేనిదేమిటి?

ఆకర్షణ! ఆకర్షణ అనేది నిజానికి ఓ భ్రమ!

తనకు నిజంగా ఆలోచించి అర్థం చేసుకునే శక్తే ఉంటే, శాంతికీ, ప్రియంవదకూ భూమికీ ఆకాశానికీ ఉన్నంత తేడా ఉంది!

శాంతెక్కడ? ప్రియంవదెక్కడ? పవిత్రమైన శాంతి ఎదుట నిలబడే అర్హత, కట్టుకున్న భర్తనే దగా చేస్తున్న ప్రియంవదకు ఎక్కడుంది? పవిత్రత ప్రస్తావనే వస్తే తనకు శాంతి పక్కన నిలబడే అర్హతుందా?

శ్రీచంద్ర ఆలోచనలు. ఇలా పరిపరి విధాలా కొనసాగుతున్నాయి.

నిశ్శబ్దంతో కూడిన అర్ధరాత్రి వాతావరణం. లేచి నిలబడ్డాడు శ్రీచంద్ర.

వేరే బెడ్‌పై హాయిగా నిద్రపోతున్న నవీన్ శ్వేతల్ని చూసాడతను. ఎంత అందంగా ముచ్చటగా ఉన్నారిద్దరు! అనుకున్నాడు.

పిల్లలిద్దరి చుబుకాల్ని నిమిరి మెల్లిగా మెట్లెక్కి డాబాపైకి చేరుకున్నాడు శ్రీచంద్ర. చలి విపరీతంగా ఉంది.

ఆ కాలనీ అంతా ప్రశాంతంగా ఉంది. మెరిసే నక్షత్రాల్ని, గంభీరంగా ఉన్న ఆకాశాన్ని చూసాడు.

అలా కొన్ని నిముషాలు గడిచాయి.

ఒక స్థిర నిర్ణయానికొచ్చినట్టు తల పంకించాడు. 'అవును అలాగే చెయ్యాలి' మనసులో అనుకుని సిగరెట్ వెలిగించాడు శ్రీచంద్ర. దాని పొగ ఆకర్షణలాగే క్రమంగా కనుమరుగైంది.

☆